## క్లుప్తంగా

### పోకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బాపట్ల:** బాపట్ల జిల్లా చరిత్ర ఘనమైందని ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి సాయిబాబు పేర్కొన్నారు. బాపట్ల చరిత్ర తెలియజేసేవిధంగా మంగళవారం స్థానిక టౌన్‌హాలులో పోకెట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పోలిస్తే బాపట్ల జిల్లా ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకుందన్నారు. జాతీయ స్థాయిలో అనేక రకాలుగా ఖ్యాతి పొందిందని వివరించారు. తెలుగు పద్యానికి బాపట్ల జిల్లా పట్టం కట్టిందన్నారు.

### రసవత్తరంగా సాగిన కబడ్డీ పోటీలు



**రేపల్లె రూరల్:** ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు మంగళవారం మండలంలోని అన్ని సచివాలయ కేంద్రాలలో నిర్వహించారు. పోటీలలో భాగంగా రాష్ట్ర అధికార క్రీడ కబడ్డీ ఆటను క్రీడాకారులచేత సచివాలయ సిబ్బంది ఆడించారు. మండలంలోని వడ్డీవారిపాలెం జెడ్పీ హైస్కూలులో నిర్వహించిన కబడ్డీ ఆటల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు. చాత్రగడ్డ, రాజుకాల్వ, పేటేరు, సింగుపాలెం తదితర సచివాలయ కేంద్రాలలోనూ కబడ్డీ ఆటను ఆడారు. పోటీలను సచివాలయాల సిబ్బంది పర్యవేక్షించారు.

### వైఎస్సార్ బీమా నగదు అందజేత



**రేపల్లె రూరల్:** మండలంలోని పేటేరు పంచాయతీ మిల్లు బజారులోని దివి హరికృష్ణ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. మృతునికి వైఎస్సార్ బీమా పథకం వర్తించటంతో గ్రామ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ కనపర్తి రవికిరణ్ ప్రభుత్వం నుంచి అందిన రూ.10వేలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. బీమా సొమ్మును ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే అందజేస్తామని భరోసా ఇచ్చారు.

### గడువులోగా టెండర్లు దాఖలు చేయండి

**నిజాంపట్నం:** 2023-24 సంవత్సరానికి విద్యార్థుల శిక్షణ కొరకు స్టడీ మెటీరియల్స్ కొనుగోలు చేయటానికి టెండర్ వేయడం జరుగుతుందని నిజాంపట్నం ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సుధాకర్‌బాబు తెలిపారు. మంగళవారం నిజాంపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా జాయింట్ కలెక్టర్, చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ, టీఆర్‌సీ, ప్రభుత్వ ఐటీఐ గూడవల్లిలోని విద్యార్థులకు శిక్షణ కొరకు మెటీరియల్స్ కొనుగోలు చేయుటకు 2023-24 సంవత్సరానికి గానూ టెండర్స్ వేయడం జరుగుతుందన్నారు. పోర్టల్ ద్వారా టెండర్ వేయటానికి ఆసక్తి, అనుభవం గల సరఫరా దారులు వెబ్ పోర్టల్ నందు తమ టెండర్‌లను ఈనెల 8వ తేదీలోగా దాఖలు చేయాలని కోరారు.

### యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కొల్లివర:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె.వి.కేదారనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యాశాఖ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు జి.నాంచారయ్య, ఎంఈవో-1, 2 సాల్మాన్‌రాజ్, ఝూన్సీలత చేతుల మీదుగా ఆంగ్ల నూతన సంవత్సర కాలమాని(క్యాలెండర్), డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ ఉద్యోగులందరికీ నూతన ఆంగ్ల సంవత్సరంలో మంచి జరగాలని ఆకాంక్షించారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపి స్వీట్‌లు అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు సీహెచ్ శివశంకర్, కార్యదర్శులు షేక్ కాలేషావలి, మృత్యుంజయరావు, చింతయ్య, వహాబ్, సత్తార్, భూపతి నాయుడు, రాము, సాయిబాబు పాల్గొన్నారు.

### బీజేపీ మండల పార్టీ అధ్యక్షునిగా నందకిషోర్

**తెనాలిటౌన్:** తెనాలి రూరల్ మండలం బీజేపీ అధ్యక్షునిగా అంగలకుదురు గ్రామానికి చెందిన కడియాల నంద కిషోర్ నియమితులయ్యారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో నందకిషోర్‌కు నియామక పత్రాన్ని రాష్ట్ర అధికార ప్రతినిధి పాటిబండ్ల రామకృష్ణ అందజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మండల గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# ఎమ్మెల్యే కోన రఘుపతిపై ఆరోపణలు చేస్తే సహించం..

- సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకుల తీర్మానం

**పిట్టలవానిపాలెం:** రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కోన రఘుపతిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పిట్టలవానిపాలెం మండల వైఎస్సార్ సీపీ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. మండల కేంద్రంలోని జలవనరుల శాఖ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని కులాల వారిని సమన్వయంతో చూస్తున్న కోన రఘుపతిని గతంలో కంటే రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఆయనంటే గిట్టని వారు కొందరు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన పట్ల తప్పుగా ప్రచారం చేస్తున్న వారు తెలుసుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయన్నారు. వారికి రాజకీయ భవిష్యత్ ఎక్కడ నుంచి వచ్చిందో తెలుసుకోవాలన్నారు. పార్టీలో చీలిక తీసుకురావాలని, కోన రఘుపతిని డామేజ్ చేయాలని కొందరు ఆడుతున్న నాటకంలో పావులుగా సదరు వ్యక్తులను వాడుకుంటున్నారని ఆ విషయాన్ని ఆరోపణలు చేస్తున్నవారు గమనించుకోవాలన్నారు. 2024 ఎన్నికల్లో కోన రఘుపతిని గెలిపించుకుంటామని ముక్తం కంఠంతో తెలిపారు. ఎంపీపీ షేక్ బాజి, వైఎస్సార్ సీపీ నాయకులు దొంతిరెడ్డి కోటిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు చిరసాని నారపరెడ్డిలు మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, 11 మంది ఎంపీటీసీ సభ్యులు కోన రఘుపతి వెంటే ఉన్నారని తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దెందుకూరి సీతారామరాజు, మండే విజయ్‌కుమార్, అహ్మద్‌హుస్సేన్, యేత్ర అశ్వినిరెడ్డి, కరీమున్నీసా, బడుగు ప్రకాశరావు, అల్లూరి సురేష్‌బాబు, బొలగాని సుబ్బారావు, ఎనుముల కోటేశ్వరరావు, కుంతం ప్రసన్నరాజు, సీతయ్య, బొలగాని అరుణ కుమారి, సుబ్బారావు, చేబ్రోలు వీరయ్య, శ్యామల నాగిరెడ్డి, మంతెన గంగరాజు తదితరులు ఉన్నారు.



సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన

**వెల్లటూరు(భట్టిప్రోలు):** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రతి పౌరుడు విధిగా పాటించాలని తహసీల్దార్ ధూళిపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. భట్టిప్రోలు మండలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం భారత ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన ఎన్నికల నియమావళి(ఎస్‌వీఈఈపీ)పై మెగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా నిబద్ధతగల నాయకులను ఎన్నుకోవడం ద్వారానే దేశ ప్రగతి, సమాజ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందేశాన్ని ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు చేరవేయాలని కోరారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ఓటింగ్‌లో పాల్గొని 100 శాతం ఓటింగ్ జరిగేటట్లు కృషి చేయాలని తెలిపారు. హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎ మోహనకృష్ణ రూపొందించిన మోడల్ ఈవీఎం పని తీరును పరిశీలించి ఆ విద్యార్థి సృజనాత్మకతను తహసీల్దార్ అభినందించారు. ఈ నెల 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటరు దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.అరుణకుమారి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్, కె. శివరామకృష్ణ, కుటుంబరావు, రెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్ వెంకటేశ్వరరావు, విద్యార్థులు

## దేశానికి సేవచేయటం పూర్వ జన్మ సుకృతం

**దుండివారిపాలెం(కర్లపాలెం):** సైనికుడిగా దేశానికి సేవచేయటం పూర్వ జన్మ సుకృతమని ఏపీ అసెంబ్లీ చీఫ్ మార్షల్ దుండి ఏడుకొండలరెడ్డి చెప్పారు. దుండివారిపాలెం గ్రామానికి చెందిన వారి రవీంద్రారెడ్డి 19ఏళ్ళ పాటు సైనికునిగా సేవలందించి పదవీ విరమణ పొంది సోమవారం స్వగ్రామం దుండివారిపాలెం వచ్చిన సందర్భంగా గ్రామంలోని యువకులు గ్రామపెద్దల సహకారంతో ప్రత్యేకంగా వేదిక ఏర్పాటు చేసి రవీంద్రారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. తొలుత గ్రామంలోని యువకులు రవీంద్రారెడ్డి దంపతులను బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద నుంచి ర్యాలీగా గ్రామానికి తీసుకుని వచ్చి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై రవీంద్రారెడ్డి దంపతులను అతని తల్లిదండ్రులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని మాజీ సైనికులకు సన్మానం చేశారు. చీఫ్ మార్షల్ ఏడుకొండలరెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికులను సన్మానించుకోవటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాజీ సైనికుడు రవీంద్రారెడ్డి దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

## నాటుసారా తయారీదారులపై కఠిన చర్యలు

సెబ్ సీఐ శ్రీనివాసరావు

**బాపట్లటౌన్:** నాటుసారా తయారుచేస్తే కఠిన చర్యలు తప్పవని సెబ్ సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని స్టువర్టుపురం పెదగ్యాంగ్‌కు చెందిన దేవర సుధీర్, అతని భార్య రాణిలు నాటుసారా తయారుచేస్తుండగా మంగళవారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఈ దాడిలో 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. సెబ్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ నాటుసారా తయారీదారులు ఆ వృత్తిని పూర్తిగా నిషేధించాలన్నారు. పదేపదే నాటుసారా కేసుల్లో అరెస్ట్ అయిన వ్యక్తులపై పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు. దాడుల్లో సెబ్ ఎస్ఐ ప్రభుదాస్, సిబ్బంది పాల్గొన్నారు.



నాటుసారా తయారీదారులను అదుపులోకి తీసుకున్న సెబ్ అధికారులు

## గ్రామాల్లో బాలరాముని అక్షింతల వితరణ

**భట్టిప్రోలు:** అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలం గొరిగపూడి పంచాయతీ పరిధిలోని దాసరిపాలెం, వరికూటివారిపాలెం గ్రామాల్లో మంగళవారం అయోధ్య బాలరాముని అక్షింతల వితరణ కార్యక్రమం జరిగింది. గ్రామ పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్లపల్లి శివనాగమల్లేశ్వరరావు గురుస్వామి, ఎస్ఎస్ఎఫ్ సాంస్కృతిక విభాగం బాపట్ల జిల్లా ఖండ ప్రముఖ్ పొన్నపల్లి సత్యన్నారాయణలు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటా రామనామస్మరణ చేస్తూ సాయంకాలం ఇంటి ముందు 5 వొత్తులతో దీపారాధన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నిర్వాహకులు వరికూటి శివగోపి, ఎస్ఎస్ఎఫ్ నిర్వాహకులు బండారు జ్వాలా నరసింహ, రామిశెట్టి నరసింహారావు, మోదడుగు సూరిబాబు, మురళీకృష్ణ, లంక కృష్ణకుమారి, పేరం కోటేశ్వరరావు, కొంటి బాబురావు, వరికూటి రంగరాజ పెరుమాళ్ళు, చిట్టెమ్మ, సీతామహాలక్ష్మి, సత్యన్నారాయణ, రేపల్లె ఆంజనేయులు, బి. వేదవతి పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న ఎస్ఎస్ఎఫ్ నిర్వాహకులు, భక్తులు

## వైఎస్సార్‌సీపీ మండల కార్యవర్గం ఎన్నిక

**కర్లపాలెం:** వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన యల్లావుల ఏడుకొండలును నియమిస్తూ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. మండల ఉపాధ్యక్షులుగా ఆట్ల నాగేశ్వరరెడ్డి, గొర్రుముచ్చు మీరయ్య, ప్రధాన కార్యదర్శులుగా ఆట్ల శ్రీనివాసరెడ్డి, కత్తి డానియేల్, కారంకి ప్రసాద్‌రావు, ట్రెజరర్‌గా ఎండి అమీర్‌బేగ్, కార్యదర్శులుగా చుక్కా సుబ్బారావు, జంగం ఇసాక్, నాగమల్లేశ్వరరావు, ఏత్ర రెడెంకారెడ్డి, శవనం రాంబాబురెడ్డి, జోగి బెనర్జీ, కార్యవర్గ సభ్యులుగా అక్కల రామిరెడ్డి, గున్నం ఆదినారాయణ, కాగిత సుభాష్ చంద్రబోస్, శీలం వీరారెడ్డి, సూరినేని మురళీకృష్ణ, కుంచాల రత్నారెడ్డి, దొంతిరెడ్డి శివారెడ్డి, కాకర్లపూడి హరి బాబురాజు, గొంతుకొల్లు యాకోబు, కంకిపాటి నాగరాజు, ఎస్‌కె.అల్లాభక్షు(యానాది), ఎస్‌కె.కాశింవలి, నంగు నాగేంద్రరెడ్డి, పులుగు లక్ష్మారెడ్డిలను నియమించారు.

## తైక్వాండో పోటీల్లో ఫాతిమాకు ద్వితీయ స్థానం

**తెనాలిఅర్బన్:** ఛాన్ హన్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఫెడరేషన్, బోధిధర్మ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెనాలి నెహ్రూనికేతన్ పాఠశాలకు చెందిన షేక్ సనా ఫాతిమా ద్వితీయస్థానం సాధించిందని నెహ్రూనికేతన్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ తెలిపారు. బాలికను పాఠశాల ఆవరణలో మంగళవారం అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.



### కోదండ రామాలయంలో పూజలు

**నాగరాజుపాలెం(కర్లపాలెం):** గ్రామంలో వేంచేసియున్న కోదండరామ స్వామి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం సహస్ర నామార్చన పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తుమ్మా పోలిరెడ్డి, ఎస్‌కె కాశిం, సుబ్బారావులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి కాందూరి కృష్ణమాచార్యులు సీతారాముల విగ్రహాలకు సహస్ర నామార్చన పూజలతో పాటు అర్చనలు, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

### నేడు కొత్త పింఛన్ల మంజూరు పత్రాలు పంపిణీ

**భట్టిప్రోలు:** భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పింఛన్ పెంపు ఉత్సవాలలో భాగంగా నూతన పింఛన్ల మంజూరు పత్రాలు, నగదు అందజేయనున్నట్లు ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ దావూరి వెంకట లలితా కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, మండల ప్రత్యేక అధికారి ఎం.హనుమంతరావు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

### నేడు పింఛన్‌ల పంపిణీ

**వేమూరు:** మండల పరిషత్ కార్యాలయంలో నేడు పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో అనురాధ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అవ్వా తాతల పింఛన్లను రూ.3వేలకు పెంపుదల చేయడం జరిగిందని ఆమె చెప్పారు. బుధవారం నుంచి పెంపుదల చేసిన పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

### ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

**కర్లపాలెం:** గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తున్న ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కర్లపాలెంలో చోటు చేసుకుంది. కర్లపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్లపాలెంలో గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తున్న ఓలేటి విజయకుమార్(సాయి) (26) సోమవారం రాత్రి తన ఇంట్లో చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతిచెందాడు. అతని భార్య శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

### అక్రమ మద్యం విక్రేత అరెస్టు

**రేపల్లెరూరల్:** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని పిరాట్లంక గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. చోడాయపాలెం ఎస్ఐ అబ్దుల్ రజాక్ వివరాల మేరకు ముందుస్తుగా అందిన సమాచారంతో పిరాట్లంక గ్రామంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాగమల్లేశ్వరరావు అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి ఐదు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.

### అయోధ్య అక్షింతలు పంపిణీ

**తెనాలిఅర్బన్:** అయోధ్యలోని రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను మంగళవారం 35వ వార్డులో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ గొడవర్తి శ్రీ సాయి హరేరామ్ ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ రోజు ఆలయాల్లో పూజలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సాయంత్రం ఆరు గంటలకు ఐదుదీపాలు వెలిగించి పండుగ చేసుకోవడం జరుగుతుందన్నారు.

## చివరి పంట భూములకు నీరివ్వండి

**తెనాలిటౌన్:** కొమ్మమూరు కాల్వ చివరి పంట భూములకు సాగు నీరు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం నాయకులు మంగళవారం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ కాల్వ చివరి భూములు 20 వేల ఎకరాలకు రెండు తడులు నీరు ఇవ్వాలని, చిరుపొట్ట దశలో ఉన్న పంటను కాపాడాలని కోరారు. నీరు విడుదల చేయకపోతే పంట దెబ్బతింటుందని, దీనితో రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారని చెప్పారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి తూబాటి శ్రీకాంత్, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యానికి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

గ్రామాల్లో పేదలకు వైద్యపరీక్షలు

**రేపల్లె రూరల్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి రక్షగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శివపార్వతి కోరారు. మండలంలోని చోడాయపాలెం పంచాయతీ బొబ్బర్లంక జెడ్పీ హైస్కూలులో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ఆమె పర్యవేక్షించి మాట్లాడారు. ప్రజారోగ్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పేదవాడు వైద్యంకోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందన్నారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా చేస్తారని, అవసరాన్ని బట్టి యూరిన్, మలేరియా, డెంగీ, కఫం పరీక్షలు చేస్తారని వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల రక్తహీనత పై ప్రత్యేక దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య శ్రీ యాప్ ద్వారా మ్యాపింగ్ చేస్తామన్నారు. ఫలితాలు ఆధారంగా ఆరోగ్య శిబిరాల్లో వారికి చికిత్సలు అందిస్తారని చెప్పారు. అనంతరం వైద్యులకు సూచనలు చేశారు. బొబ్బర్లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బి.కిషోర్, రాజశేఖర్, రమేష్, చైతన్య, నాగశ్వేతలు 159 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు, గ్రామసెక్రటరీ నాగేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ జీ.శ్రీనివాస్, ఏఎన్ఎంలు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష కార్డులను చూపుతున్న సిబ్బంది, గ్రామస్తులు



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

### జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

**కొల్లూరు :** ప్రజారోగ్యం మెరుగు పర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మంగళవారం మండలంలోని అనంతవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తు లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 204 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వై ద్యులు కావ్య, సుష్మ, ఎండీ. అతియాపరీన్, వి నయ్‌కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు.

## జగనన్న ప్రభుత్వంలో సంక్షేమానికి ప్రాధాన్యం

ఎంపీపీ షేక్‌బాజీ

**పిట్టలవానిపాలెం:** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని ఎంపీపీ షేక్ బాజి అన్నారు. మండలంలోని ఖాజీపాలెం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ శిబిరంలో 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. శిబిరంలో డాక్టర్ సునీల్‌కుమార్ (జనర్ ఫిజీషియన్), డాక్టర్ టి.లలిత( గైనకాలజిస్టు) ,పి.వెంకటేశ్వర్లు (కంటివైద్యులు) జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్‌లు పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంతం అనూష, ప్రసన్నరాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు, పార్టీ నాయకులు కూసంపూడి దేవేంద్రరాజు, దబ్బకూటి మాధవరావు, బొలగాని సుబ్బారావు, మాజీ సర్పంచ్ బడుగు ప్రకాశరావు, ఎనుముల కోటేశ్వరరావు, అల్లూరి సురేష్‌బాబు, డి.కోటిరెడ్డి, శివనారాయణరెడ్డి, అధికారులు, వైద్యసిబ్బంది, వలంటీర్‌లు, సంచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు. అనంతరం ప్రభుత్వం పెంచిన రూ.3 వేల పింఛన్‌ను ఎంపీపీ బాజీ లబ్ధిదారులకు అందజేశారు.



వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న ఎంపీపీ తదితరులు

## వైఎస్సార్‌సీపీ బాపట్ల పట్టణ, మండల కార్యవర్గం

**బాపట్ల:** బాపట్ల నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ పట్టణ, మండలపార్టీ పాలకవర్గాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ప్రకటించారు. పట్టణ అధ్యక్షుడుగా కాగిత సుధీర్‌బాబు, ఉపాధ్యక్షులుగా షేక్.సయ్యద్ పీర్, ముదు గు అక్కిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా గేరా యేషయ్య, షేక్.ఆఫ్జల్, నర్రా వెంకట్రావు, ట్రెజర్‌గా బీవీఎస్ఎస్‌వీ ప్రసాద్, సెక్రటరీలుగా షేక్.కరీమ్, సాంబ చెన్నకేశవనాయుడు, సూరేపల్లి ఆదిలక్ష్మి, పేరికల రాజు, పులుగు చంద్రశేఖర్‌రెడ్డి, ఇనపగోళ్ళ రంగరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా శాయిల మురళీ, షేక్. నజీముద్దీన్, ఉప్పాల శ్రీను, సోముల రాజశేఖర్ రెడ్డి, మద్దాసాని సుధాకర్, తన్నీరు అంకమ్మరావు, మాసా కళ్యాణచక్రవర్తి, గవిని ఇందిర, తటవర్తి శీరీష, కొటికలపూడి సురేష్, ఇమ్మడిశెట్టి అంకమ్మరావు, తటవర్తి లక్ష్మీనారాయణ, చింతా దేవసహాయం, అడే చైతన్య రాజులను ప్రకటించారు. మండలపార్టీ అధ్యక్షుడుగా కోకి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులుగా జొన్నలగడ్డ ఇస్సాక్, ఎండేటి నవీన్‌కుమార్, జనరల్ సెక్రటరీలుగా పిట్టు శ్రీనివాసరెడ్డి, మోర్ల సముద్రాలగౌడ్, జాస్తి వెంకటేశ్వరరావు, ట్రెజరర్‌గా నామన చక్రవర్తి, సెక్రటరీలుగా గోసల కోదండం, బి.శ్యామ్‌ప్రసాద్, రాగాల చిన్నకోటేశ్వరరావు, బుర్రా వలిబాబు, నక్కల భూలక్ష్మీ, బొనిగల డేవిడ్‌రాజ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జంపని రోశమ్మ, కొక్కిలిగడ్డ నాగరాజు, విచారపు శ్రీనివాసరావు, రాఘవ, తుపాకుల బేబి,అద్దంకి వెంకటేశ్వర్లు, గవిని శ్రీను, దర్శి కిషోర్, పసుపులేటి అశ్వనికుమార్, నట్టాల శ్యామ్యూల్, గొర్లమూడి శ్యామ్యూల్, చేబ్రోలు రామారావు, అసోది శ్రీకృష్ణ, కోటా ఉషారాణి ఎంపికయ్యారు. పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులుగా ఉయ్యూరు లీలాశ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా బడుగు ప్రకాశరావు, దబ్బకూటి మాధవ్, జనరల్ సెక్రటరీలుగా కంచర్ల ప్రకాశ్, బొలగాని సుబ్బారావు, బొరుగడ్డ ఆదామ్, ట్రెజరర్‌గా మంత్తెన రాజా చంద్రరాజు, సెక్రటరీలుగా జక్కుల డేవిడ్‌రాజు, కొండవీటి శ్రీనివాసరావు, కరీమ్‌బేగ్, జి.ఏసు, నాగమల్లేశ్వరరావు, నర్రా సుబ్బారావులను ప్రకటించారు.

## బాబా ఆలయంలో జయంతి వార్షికోత్సవాలు ప్రారంభం

**భట్టిప్రోలు:** భట్టిప్రోలు రథం సెంటర్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో 79వ ధనుర్మాస జయంతి వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బాబావారికి ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, కాకడ హారతి శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఎం. సాంబశివరావు, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలన, పతాకావిష్కరణ చేశారు. సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో గీతా పారాయణం జరిగింది. రాత్రి షిరిడీ సాయిబాబా, ఆంజనేయ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల ప్రవచనాలతో స్తోత్రాలు, స్తుతులు, గేయాలను హేమ విశలేశ్వర స్వామి దేవస్థాన కమిటీ మహిళా సమాజం ఆర్గనైజర్ అల్లం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాత్రి పల్లకీ, ఊయల, పవళింపు సేవలు, శేజా హారతి నిర్వహించారు. కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎం. సాంబశివరావు, కోశాధికారి బూర్లె కిరణ్‌కుమార్‌లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



గీతా పారాయణంలో పాల్గొన్న బ్రహ్మ విద్యాశ్రమం నిర్వాహకులు

## విద్యార్థి దశ నుంచే ఆచరణాత్మక జ్ఞానం అవసరం

**తాడేపల్లిరూరల్:** విద్యార్థి దశ నుంచే విద్యార్థులు ఆచరణాత్మక జ్ఞానం కలిగి ఉండాలని ప్రముఖ క్లినికల్ ఫార్మసిస్ట్ ఎక్స్ అఫీషియో మెంబర్, ఎఫ్ఐపీ (ఇంటర్నేషనల్ ఫార్మసీ ఫెడరేషన్) మన్సిషా దోషి అన్నారు. మంగళవారం మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామంలో ఉన్న నిర్మల ఫార్మసీ కళాశాలలో బ్రిడ్జింగ్ ది గ్యాప్ బిట్వీన్ అకాడమియా అండ్ ప్రాక్టీస్ అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంత పరమైన జ్ఞానంతో ఉద్యోగాన్ని సాధించలేరని, ఒకవేళ సాధించినా ఎక్కువ కాలం ఆ ఉద్యోగాన్ని చేయలేరని అన్నారు.